బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

దేవరుప్పుల, జూలై 13: బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్, సోమసుందర్ కుటుంబాన్ని పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ శనివారం పరామర్శించారు. సోమశేఖర్ తండ్రి నర్ర కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోనే బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు కారుపోతుల యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్సపొందుతుండగా ఇంటికెళ్లి పరామర్శించారు. వీరిద్దరి కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుడు కారుపోతుల భిక్షపతి, పాలకుర్తి దేవస్థాన కమిటీ మాజీ సభ్యుడు తీగల సత్తయ్య, నర్ర యాకయ్య ఉన్నారు.

నర్ర సోమశేఖర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి, జూలై 13: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై లింగారెడ్డి అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా శనివారం మండలంలో గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌క్రైమ్ మత్తుపదార్థాలపై ఎస్సై అవగాహన కల్పించారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో పూలమొక్కలు నాటారు. సిబ్బంది సోమిరెడ్డి, రాజ్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎస్సై లింగారెడ్డి

'ప్రజాదరణ' ఆశ్రమంలో అన్నదానం

జఫర్‌గడ్, జూలై 13 : మండలంలోని రేగడితండా శివారులో ఉన్న మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమంలో విద్యార్థులకు ఎన్ ఆర్ఐ సాయిచరణ్ బర్త్ డే సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఆశ్రమంలో శనివారం సాయిచరణ్ కుటుంబ సభ్యులు హాజరై విద్యార్థుల సమక్షంలో బర్త్ డే కేక్ కట్ చేశారు. విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ విద్యార్థులందరికీ సాయిచరణ్ తండ్రి మామిడాల వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఆశ్రమ సహాయ నిర్వాహకురాలు పూజిత మాట్లాడుతూ ఎన్ఆర్ఐ సాయిచరణ్ బర్త్‌డే వేడుకలను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఆశ్రమ విద్యార్థులకు అన్నదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు అన్నదానం చేస్తున్న సాయిచరణ్ కుటుంబ సభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RENT/ LEASE

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకార్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమ్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-318972

PLOT FOR SALE

★వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327684

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫ్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, స్పృహ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-00

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎన్‌హెచ్‌పై భారీగా ట్రాఫిక్ జామ్

- చిన్నపెండ్యాలలో ఢీకొన్న కారు, ట్రాక్టర్
- రోడ్డుకు అడ్డంగా బోల్తా
- రెండు కిలోమీటర్లు నిలిచిన వాహనాలు

చిల్పూరు, జూలై 13 : జాతీయ రహదారిపై శనివారం రెండు వాహనాలు ఢీకొనగా భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. హనుమకొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు, హైదరాబాద్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ మండలంలోని చిన్నపెండ్యాల వద్ద ఢీకొన్నాయి. రెండు వాహనాలు రహదారికి అడ్డంగా బోల్తా పడ్డాయి. సాయంత్రం 6.45 గంటలకు ప్రమాదం జరగ్గా రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. ఎస్సై ముత్యం రాజేందర్ చేరుకొని రోడ్డుపై అడ్డంగా ఉన్న వాహనాలను జేసీబీతో పక్కకు తొలగింపజేశారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కానిస్టేబుళ్లు ఇంద్రచారి, నాజర్, ప్రవీణ్ ఉన్నారు.


చిన్నపెండ్యాల జాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్

జాతీయ రహదారిపై పల్టీ కొట్టిన కారు

రోడ్డుకు అడ్డంగా బోల్తా పడిన ట్రాక్టర్

విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తాం

- సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ తిరుపతి

పెంబర్తిలోని మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న తిరుపతి

జనగామ రూరల్, జూలై 13 : విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ తిరుపతి అన్నారు. పెంబర్తిలోని మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఇక్కడ అసౌకర్యాలతోపాటు సీనియర్ విద్యార్థుల వేధింపులు తట్టుకోలేక 19 మంది విద్యార్థులు పాఠశాల గోడ దూకి జనగామలోని హాస్టల్‌కు వెళ్లిపోయినట్లు పత్రికల్లో కథనాలు రావడంతో ఆయన స్పందించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఓ ఉపాధ్యాయుడు, సీనియర్ విద్యార్థులు తిట్టారని, మరోవైపు పాఠశాల దూరంగా ఉండడంతో అసౌకర్యానికి గురైనట్లు తెలిపారు. ఇక్కడ ఉండలేకనే జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ హాస్టల్‌కు వెళ్లిపోయామన్నారు. దీనిపై స్పందించిన విద్యాశాఖ అధికారులు విద్యార్థులను దూషించిన ఉపాధ్యాయుడిని పాఠశాల నుంచి తొలగించామని తెలిపారు. విద్యార్థులకు వారం రోజుల్లో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతృప్తి చెందారు. అధికారులు వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యాశాఖ రీజినల్ కోఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ అనిత పాల్గొన్నారు.

హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక..

- కేజీబీవీ నుంచి అర్ధరాత్రి వెళ్లిన ఇద్దరు విద్యార్థినులు
- నర్మెట మండల కేంద్రంలో వెలుగులోకి..

నర్మెట, జూలై 13: హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక ఇద్దరు విద్యార్థినులు శుక్రవారం అర్ధరాత్రి గోడదూకి పారిపోయిన ఘటన శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. నర్మెట కేజీబీవీలో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక శుక్రవారం అర్ధరాత్రి గోడదూకి పారిపోయారు. సామగ్రితో కాలినడకన వెళ్లి ఆగాపేటకు చేరుకోగా స్థానికుడు ఒకరు ఇంత అర్ధరాత్రి ఎక్కడికి బయల్దేరారని బాలికలను ప్రశ్నించగా, హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక ఇంటికి వెళ్తున్నామని చెప్పారు. దీంతో అతడు వారికి నచ్చచెప్పి రాత్రి అతడి ఇంట్లో ఆశ్రయం కల్పించాడు. శనివారం ఉదయం కేజీబీవీ అధికారులకు, తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. వెంటనే ఎస్‌వో రజిత, సిబ్బంది, వారి తల్లిదండ్రులు చేరుకొని విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లినట్లు తెలిసింది. కాగా, విద్యార్థులు అర్ధరాత్రి వెళ్తుండగా హాస్టల్‌లో వార్డెన్, సిబ్బంది లేరా? అర్ధరాత్రి బాలికలకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నించారు. మండల కేంద్రానికి సుమారు ఆరు కిలోమీటరు దూరంలో కేజీబీవీ ఉంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు అంటున్నారు. కేజీబీవీ ఎస్‌వో రజితను వివరణ కోరగా విద్యార్థులు హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక వెళ్లారని తెలిపారు. దీనిపై వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి అప్పగించామని తెలిపారు.

రేపటి గ్రీవెన్స్ సెల్ రద్దు

జనగామ, జూలై 13 (నమస్తే తెలంగాణ): ఈనెల 15 సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు సాధారణ బదిలీ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, హనుమకొండ కలెక్టరేట్‌లో రైతుభరోసా వరంగల్ ఉమ్మడి జిల్లా అధికారుల సమీక్షలో పాల్గొనాల్సిన ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

దూడ వద్ద రోదిస్తున్న రైతు దాసరి రాజు

విద్యుదాఘాతంతో దూడ మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 12 : మండలంలోని తాటికొండలో ఓ దూడ శనివారం విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. బాధితుడు దాసరి రాజు తన పశువులను పామ్ ఆయిల్ తోటలో గడ్డి మేపుతున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్ కొట్టి ఆవుదూడ మృతి చెందింది. రూ.40వేల విలువ ఉంటుందని బాధితుడు వాపోయాడు.

బసిరెడ్డిపల్లిలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరిస్తున్న సిబ్బంది

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

బచ్చన్నపేట, జూలై 13: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వానకాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్‌లో పోయాలన్నారు. మోరీల్లో చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది వార్డుల వారీగా పారిశుధ్య పనుల నిర్వహణ చేపట్టాలని, రోజూ ఎనిమిది గంటలు విధిగా పనిచేయాలని, వాటర్‌మెన్‌లు తాగునీటిని రోజూ ప్రజలకు అందించాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా పైపులైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. ట్యాంకులను శుభ్ర పరిచి క్లోరినేషన్ చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

- హామీ ఇచ్చిన మంత్రి సీతక్క
- పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు

బచ్చన్నపేట, జూలై 13 : గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్, బిల్‌కలెక్టర్లు, సఫాయి, ఎలక్ట్రీషియన్, వాటర్‌మెన్ తదితర సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారని ఆ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహులు, కార్యదర్శి శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రికి అక్కడికి సంఘం నేతలు వినతిపత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రెండు మూడు రోజుల్లో జీవో 51 రద్దుపై ఉత్తర్వులు వెలువడతాయని చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ జీవోతో పంచాయతీ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో ఏయే హోదాలో పని చేశారో అవే విధులు నిర్వర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మల్టీపర్పస్ విధానంతో కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు విలువ లేదని, ఆ జీవోను రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. పంచాయతీ ఉద్యోగులకు జీవో 60 ప్రకారం నెలకు రూ.19,500 వేతనం అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సీహెచ్.మల్లాచారి, ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

లింగాలఘనపురం, జూలై 13: మండలంలో మృతుల కుటుంబాలను మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. వనపర్తిలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన విద్యుత్ ప్రైవేట్ ఉద్యోగి మల్లేశం మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. వడిచర్లలో కూటిగంటి యాదగిరి మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. లింగాలఘనపురంలో కారంపురి చంద్రయ్య తల్లి నర్సమ్మ వృద్ధాప్యంతో మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. నాయకులు కొల్లూరి శివకుమార్, బొల్లంపెల్లి నాగేందర్, బత్తిని అశోక్, నీలం మోహన్, దూసరి సోమనర్సయ్య, బుషిగంపల ఆంజనేయులు, గండి సుకేశ, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

మల్లేశ్ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

ఎండిన ఎల్లంల చెరువు

జనగామ రూరల్, జూలై 13: మండలంలోని ఎల్లంల గ్రామంలోని చెరువు పూర్తిగా ఎండిపోయింది. ఏటా వానకాలంలో వాగులు, వంకలు ఎక్కడ చూసినా పొంగి పొర్లేవి. చెరువులు, కుంటలు నిండు కుండలా కనిపించేవి. గత ప్రభుత్వం గోదావరి జలాలతో నింపడం, వానలకు వరద చేరి కళకళలాడేవి. కానీ ప్రస్తుతం ఎల్లంల చెరువు శిఖం పడావు భూమిని తలపిస్తూ వెలవెలబోతోంది.

ఎల్లంలలో ఎండిపోయిన చెరువు

'జంగా'ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల, జూలై 13: ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న జంగా రాఘవరెడ్డిని శనివారం దేవరుప్పుల మండలానికి చెందిన పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండలోని ఆయన నివాసంలో కలిసిన వీరంతా జంగా రాఘవరెడ్డిని శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. వీరిలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు నునావత్ నర్సింహ, ధరావత్ యాకన్న, జాటోత్ వీరన్న, నవీన్‌నాయక్, బానోత్ మహేందర్, భాస్కర్, బూక్యా కిషన్, జరుపుల శ్రీకాంత్, ఇల్లెందుల ఎల్లయ్య, సంపంగి యాకరాజు ఉన్నారు.

జంగా రాఘవరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దేవరుప్పుల, జూలై 13: మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ లబ్ధిదారులకు తొర్రూరు కార్యాలయానికి తీసుకుపోగా ఎమ్మెల్యే చెక్కులను అందించారు. దౌపాటి రవి, ధరావత్ నవీన్‌నాయక్, దేవ్‌నాయక్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

దేవరుప్పుల, జూలై 13: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగోని సుమ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆమె మాట్లాడుతూ విద్యారంగాన్ని ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు బకాయిపడ్డ రూ.8,214.57కోట్లు విడుదల చేసి న్యాయం చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, మండలాల్లో ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డుపైనే పార్కింగ్

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు
- ఇబ్బంది పడుతున్న మల్లన్న భక్తులు, ప్రయాణికులు

ఐనవోలు, జూలై 13 : మండల కేంద్రంలోని వైన్‌షాప్ ఎదుట మందుబాబులు ఇష్టారీతిన చేస్తున్న వాహనాల పార్కింగ్‌తో ఐనవోలు మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి నుంచి హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానం చేసే రోడ్డు పున్నేల్ క్రాస్ నుంచి ఐనవోలు మీదుగా పెద్దపెండ్యాల క్రాస్ వరకు ఉంటుంది. మండల కేంద్రంలోని వైన్స్ ముందు రోడ్డుపై విచ్చలవిడిగా వాహనాలు పార్కింగ్ చేస్తుండడం వల్ల ప్రమాదాలు కూడా జరుగుతుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఐనవోలు మల్లికార్జునస్వామి పుణ్యక్షేత్రానికి హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులు ఈ రోడ్డు గుండానే ఆలయానికి చేరుకోవాలి. రెండు జాతీయ రహదార్లకు లింక్ రోడ్డుతో పాటు ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నేల్, గర్నిళ్లపల్లి, వెంకటాపురం తదితర గ్రామాల ప్రజలకు ప్రధాన రోడ్డు ఇదే. వైన్స్ ముందు వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయడమే కాకుండా, ప్రయాణికులు ఎవరైనా ప్రశ్నిస్తే చాలు మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు గొడవకు దిగుతున్నారు. ఇంకా రాత్రి అయితే ద్విచక్రవాహనంపైన మహిళలు ఆ రోడ్డు మీదుగా ప్రయాణం చేయాలంటేనే భయపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు, కూతవేటు దూరంలో పోలీసుస్టేషన్ ఉన్నా ప్రయాణికులు ఇటువంటి దుస్థితి ఎదుర్కోవాల్సి రావడం ప్రయాణికులు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి మల్లన్న భక్తులు, ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నాస్తిక సమాజం మహాసభలను విజయవంతం చేయాలి

పాలకుర్తి, జూలై 13: ఈనెల 24న హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని డాక్టర్ జయగోపాల్ ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని డాక్టర్ జీవై సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మహాసభల కరపత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు గుమ్మడి రాజుల సాంబయ్యతో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మూఢనమ్మకాలు పెరిగిపోతున్నందున వాటి నిర్మూలన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పసులాది ప్రశాంత్, బీరెపల్లి రవివర్మ, కాకర్ల కృష్ణకుమార్, పసులాది యాకయ్య, చిట్యాల కొండయ్య, శంకర్, ఎల్లయ్య, సోమయ్య, రాజు, సోమచందర్, బొట్టు శ్రీధర్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్వామివారి కల్యాణంలో అర్చకులు

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, జూలై 13 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి కల్యాణం శనివారం ఆలయంలో వైభవంగా జరిగింది. అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. విజయపాల్‌కాలనీ హనుమకొండ వాస్తవ్యులు, దాతలు కస్తూరి సంతోశ్-సస్య, విద్యాసాగర్‌రావు-సహజ అన్నదానం చేశారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వతదాత, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ-మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రహ్మనపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, రాజశేఖర్, మహేశ్, విశాల్, అజయ్, కృష్ణ, లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకుందాం

సుబేదారి, జూలై 13 : శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుందామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు. మోహర్రం, తొలి ఏకాదశి పండుగల సందర్భంగా నగర శాంతి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని వరంగల్ కమిషనరేట్‌లో సీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ మత సామరస్యతకు ప్రతీక అన్నారు. పిల్లలు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, గంజాయి నిర్మూలనకు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, నందిరాంనాయక్, తిరుమల్ పాల్గొన్నారు.

శాంతి పరిరక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీపీ